తెలుగు దినపత్రిక
RNI.No.TELTEL/2022/83478

# నిజం చెప్తుతాం

NIJAM
VOICE OF TRUTH

PUBLISHED FROM : SURYAPET

బుధవారం
అక్టోబర్ 14, 2026

సంపుటి: 6 సంచిక:82

ఎడిటర్: కామళ్ల కాంతయ్య

పేజీలు: 4 వెల: రూ.1/-

## స్థానిక ఎన్నికలకు కేంద్ర బలగాలు.. హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ



ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని కోరుతూ వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర పోలీసుల పనితీరుపై తమకు నమ్మకం లేదని, వారు అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.రాష్ట్ర పోలీసులు ప్రతిపక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని పిటిషన్‌లో అప్పిరెడ్డి ఆరోపించారు. ఎన్నికల సంఘం నియమించిన స్వతంత్ర పరిశీలకుల సూచనల మేరకు కేంద్ర బలగాలు పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. గతంలో కేంద్ర బలగాల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసినా ఎలాంటి స్పందన రాలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం, కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీలను ప్రతివాదులుగా చేర్చారు.



### తిరుమలలో సాధారణంగా
## భక్తుల రద్దీ

- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 83 వేలకు పైగా భక్తులు

**తిరుమల(నిజం చెప్తుతాం)**
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టైమ్ స్లాట్ టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు.

### ప్రజా మద్దతుకు గుజరాత్ విజయమే
# నిదర్శనం

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
- గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న

### ప్రతికూల రాజకీయాలు వీడి క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్‌కు సూచన



**న్యూఢిల్లీ,అక్టోబర్13,(నిజం చెప్తుతాం)**
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. "గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు" అని ఆయన గుర్తుచేశారు."రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా?

### అబ్కారీలో 'మామూళ్ల'
# మంటలు!

- పోస్టింగులకు పెట్టుబడి.. వసూళ్లకు హుకుం!
- ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ శాఖలో వసూళ్ల పర్వంపై ఆరోపణలు
- 20--25 లక్షలు పెట్టామంటూ సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారనే ప్రచారం




**నల్గొండ జిల్లా బ్యూరో, (నిజం చెప్తుతాం):**
ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ శాఖలో మామూళ్ల వ్యవహారం కలకలం రేపుతోంది. విధుల నిర్వహణలో నిబంధనలు పాటించాల్సిన అధికారులు.. వసూళ్ల విషయంలో మాత్రం కింది స్థాయి సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు శాఖలో చర్చనీయాంశంగా మారాయి. శిక్షణకు వెళ్లిన ఎస్సైలు, కానిస్టేబుళ్ల స్థానాల్లో ఏర్పడిన ఖాళీలను కేంద్రంగా చేసుకుని మామూళ్ల వసూళ్లకు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది.

**పోస్టింగుల కోసం పెట్టుబడి పెట్టామంటూ..**
ఉమ్మడి జిల్లాలోని కొందరు ఎక్సైజ్ అధికారుల వ్యవహారశైలిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోస్టింగుల కోసం రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఖర్చు చేశామని, ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టుకోవాలనే ఉద్దేశంతో కింది స్థాయి సిబ్బందిపై వసూళ్ల ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ధారించే ఆధారాలు, అధికారిక స్పందన అందాల్సి ఉంది.

మిగతా 8వ పేజిలో..



### ఆమ్రపాలి క్యాడర్
## వివాదం

- ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్
- తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలు

**అమరావతి,(నిజం చెప్తుతాం)**
సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తన క్యాడర్ కేటాయింపు వివాదంపై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. దీంతో ఆమె క్యాడర్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠ కొనసాగుతోంది.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది.

## ప్రజలను అణచివేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్

- కేంద్ర ప్రభుత్వం ప్రజలను అణచివేస్తోంది
- ప్రజా వ్యతిరేక చర్యల్లో బీజేపీ తన బీ-టీం బీఆర్ఎస్‌నే అనుసరిస్తోంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,(నిజం చెప్తుతాం)**
ప్రజలను అణచివేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన తెలిపే జాబితా నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై పొంగులేటి స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ లాగే, కేంద్రంలో బీజేపీని కూడా ప్రజలు బొందపెడుతారన్నారు.మొన్న పేపర్ లీక్స్... నిన్న ప్రజల నిరసన హక్కును హరించడం..

### ఏపీకి వర్ష
## సూచన

- బంగాళాఖాతంలో ద్రోణి.. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు
- బుధవారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలకు అవకాశం



**అమరావతి(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. బంగాళాఖాతంపై ఏర్పడిన ద్రోణితో పాటు ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు నమోదవుతాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు.

### విదేశీ శక్తులతో కలిసి
## కమ్యూనిస్టుల కుట్ర

- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ
- వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి



**హైదరాబాద్,నిజం చెప్తుతాం)**
దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది.

## సింహాలతో సీతక్క సవారీ

- దక్షిణాఫ్రికా పర్యటనలో మంత్రి సీతక్క
- సింహాల సఫారీలో వాటి వెంటే ధైర్యంగా నడిచిన దృశ్యాలు



**హైదరాబాద్,(నిజం చెప్తుతాం)**
తెలంగాణ మంత్రి సీతక్క ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఆమె దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా సింహాల సఫారీకి వెళ్లగా, అక్కడ సింహాల వెంటే ఎంతో ధైర్యంగా నడుస్తున్న వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆమె సాహసాన్ని చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

### పండుగ ప్రయాణికులకు
## గమనిక

750కి పైగా ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,(నిజం చెప్తుతాం)**
పండుగ సీజన్ దృష్ట్యా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా 750కి పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

IRCTC

### హైదరాబాద్ నీటి సరఫరాపై
## వదంతులు

- హైదరాబాద్‌లో నీటి కొరతపై వైరల్ అవుతున్న సందేశం అవాస్తవమన్న జలమండలి
- జలమండలి పేరుతో వాట్సాప్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

**హైదరాబాద్, నిజం చెప్తుతాం)**
హైదరాబాద్ నగరంలో నీటి సరఫరాపై వాట్సాప్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల్లో తమ పేరుతో ప్రచారమవుతున్న సందేశం పూర్తిగా అవాస్తవమని హైదరాబాద్ జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) స్పష్టం చేసింది. ప్రజలు ఇలాంటి వదంతులను నమ్మవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది.






### ఇంద్రకీలాద్రిపై అన్నపూర్ణాదేవిగా
## కనకదుర్గమ్మ

- ఇంద్రకీలాద్రిపై వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు
- మూడో రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

**విజయవాడ (నిజం చెప్తుతాం)**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం, కనకదుర్గమ్మ వారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు.

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల

- గెజిట్ నోటిఫికేషన్ల తర్వాతే ప్రకటన అంటున్న ఎస్ఈసీ పునేఠా
- 50 శాతం పరిమితికి లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసిన ప్రభుత్వం
- బీసీలకు 34 శాతం కోటా పెంపు ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు



**అమరావతి,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. సంబంధిత ప్రభుత్వ శాఖలు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా మంగళవారం స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తమ సంసిద్ధతను తెలియజేసిన తర్వాత ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన తెలిపారు. నేడు ఆయన 20 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు.సమావేశం అనంతరం పునేఠా మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోటీ చేసే అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని రాజకీయ పార్టీలు కోరినట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయడంతో సహా పలు కీలక సూచనలను పార్టీల ప్రతినిధులు తమకు అందజేశారని పునేఠా వివరించారు.

# చింతపల్లి సాయిసన్నిధిలో ఆధ్యాత్మిక వైభవం





### అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు.. 108 కలశాల నెయ్యితో సాయినాథునికి విశేష అభిషేకం

చింతపల్లి అక్టోబర్ 13(నిజం చెపుతాం):
చింతపల్లిలోని శ్రీ సాయిసన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఉదయం 10 గంటలకు కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం సాయినాథునికి మధ్యాహ్న హారతి సమర్పించి, 108 కలశాల నెయ్యితో విశేష అభిషేకం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ అభిషేక కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పూజలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.అనంతరం శ్రీమతి వావిలాల నాగరాణి భాగవతారణి శివలీలలపై హరికథాగానం చేసి భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.శివలీలలను వివరిస్తూ సాగిన హరికథాగానం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రత్యేక పూజలు,అభిషేకాలు, హరికథాగానంతో శ్రీ సాయిసన్నిధిలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# త్వరలోనే మోర్ఖండి బ్రిడ్జి పనులు ప్రారంభిస్తాం స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడా, అక్టోబర్ 13 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)
1.86 కోట్ల ఆర్అండ్బీ నిధులతో వంతెన నిర్మాణ పనులు చేపడతాంబజార్హత్నూర్ మండలంలోని మోర్ఖండి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, త్వరలోనే మోర్ఖండి బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోర్ఖండి, కొల్హారి గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు వంతెనల నిర్మాణానికి మొత్తం 3.60 కోట్ల నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా కొల్హారి బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మోర్ఖండి బ్రిడ్జి పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు.
మోర్ఖండి బ్రిడ్జి నిర్మాణానికి ఆర్అండ్బీ శాఖ నిధుల నుంచి 1.86 కోట్లు కేటాయించగా, త్వరలోనే పనులు ప్రారంభించి ప్రజల రవాణా



సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.
వంతెన నిర్మాణం పూర్తయితే మోర్ఖండి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు సులభతరమవుతాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం





### తీదేడు సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

చింతపల్లి, అక్టోబర్ 13 (నిజం చెపుతాం):గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామ పంచాయతీలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశు ద్ధ్యం,తాగునీరు, వీధి దీపాలు,రహదారులు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి,సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ గ్రామసభలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్,ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ సిబ్బంది,గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ సమాచారం- భూమి, భక్తి, స్వయంసమృద్ధి రంగాల్లో సరికొత్త పుంతలు!

**- భూ వివాదాలకు ముగింపు పలికేలా తానూరులో చురుగ్గా సాగుతున్న రీ-సర్వే పనులు**

**- పారదర్శక సర్వే విధానంతో రైతులకు హక్కుల భద్రత కల్పిస్తున్న జిల్లా యంత్రాంగం**

**- రానున్న గోదావరి పుష్కరాల కోసం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతున్న బాసర జ్ఞాన సరస్వతి క్షేత్రం**

**- భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల నవీకరణతో పాటు నూతన ఆలయ నిర్మాణ పనుల వేగవంతం**

**- వయోవృద్ధుల ఆత్మగౌరవానికి వేదికగా మారిన జిల్లా కలెక్టరేట్ దినోత్సవ వేడుకలు**

**- స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు అలవాటు పెంచి ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం**

అక్టోబర్ 13, 2026 -- నిర్మల్:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):
జిల్లా అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా రైతు సంక్షేమం, ఆధ్యాత్మిక శోభ, సామాజిక సాధికారత సాధనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముమ్మర చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా తానూరు మండలంలో శరవేగంగా సాగుతున్న భూముల పునఃసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. సరిహద్దు సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ వెల్లడించారు. సర్వే ప్రక్రియ అంతా రైతుల సమక్షంలోనే పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను



ఆదేశించారు. ముందస్తు సమాచారం అందించి పక్కా ఆధారాలతో నిర్వహించే ఈ సర్వేకు రైతాంగం పరిపూర్ణ సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆధ్యాత్మిక వైభవంతో అలరారుతున్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి నూతన ఆలయ నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల నవీకరణ, నూతన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో పాత నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించి, పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మరోవైపు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి 189 మంది స్వయం సహాయక సంఘాల వయోవృద్ధ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వయోవృద్ధులు పొదుపు సంఘాల్లో చేరడం ద్వారా లభించే సామాజిక భద్రత, ఆర్థిక స్వావలంబన, ప్రభుత్వ సంక్షేమ పథకాల వినియోగంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి విజయలక్ష్మి సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం వయోవృద్ధులతో బతుకమ్మలు తయారు చేయించి, ఆటపాటలతో సాంస్కృతిక వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఆలయ అధికారిణి అంజనా దేవి, ఉద్యానవన శాఖ అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై పోలీసుల చర్యలు





### రోడ్లు, ఫుట్పాత్లు ఆక్రమిస్తే చలానాలు, కేసులు నమోదు

హుజూర్నగర్ నిజం చెపుతాం అక్టోబర్13
హుజూర్నగర్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్ల ఆక్రమణలపై హుజూర్నగర్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం ఉదయం పాత బస్టాండ్ ఎదురుగా జరిగిన ఒక దురదృష్టకర సంఘటన నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను పోలీసులు మరింత ముమ్మరం చేశారుఘటన నేపథ్యం హుజూర్నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఎన్సీఎల్ పరిశ్రమకు చెందిన బస్సు ఢీకొనడంతో రిక్షా కార్మికుడు పిట్టల రమణ (70) మృతి చెందారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రోడ్లపై ఉన్న అడ్డంకులు, ఆక్రమణల కారణంగానే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో స్పందించిన పోలీసులు ట్రాఫిక్ నియంత్రణపై తక్షణ చర్యలకు ఉపక్రమించారు

### పోలీసుల కీలక చర్యలు మరియు హెచ్చరికలు

సీఐ చరమంద రాజు ఆదేశాల మేరకు ఎస్ఐలు చలికంటి నరేష్, హనుమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి రహదారులు, ఫుట్పాత్ల ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టారు

### ఆక్రమణదారులపై కఠిన చర్యలు

రోడ్లపై అనధికారికంగా బండ్లు ఏర్పాటు చేయడం, ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం, దుకాణాల ఎదుట బోర్డులు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చలానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు

### ఆటోల ఇష్టారాజ్య పార్కింగ్కు చెక్

పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆటోల ఇష్టారాజ్య పార్కింగ్, ఫుట్పాత్ల ఆక్రమణల వల్ల పాదచారులు మరియు వాహనదారులు పడుతున్న ఇబ్బట్లను తొలగించేందుకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణను వేగవంతం చేశారు

### ప్రజలు మరియు వ్యాపారులకు విజ్ఞప్తి

ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ఏ చర్యనూ ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధిలో, ట్రాఫిక్ నిబంధనల అమలులో వ్యాపారులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారుఈ ప్రత్యేక చర్యలతో హుజూర్నగర్లో ట్రాఫిక్ వ్యవస్థ గాడిన పడుతుందని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ అధికారులు తెలిపారు

# మానవత్వం చాటిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడా, అక్టోబర్ 13 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు
బజార్హత్నూర్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్,
మంగళవారం బజార్హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోర్ఖండి మాజీ సర్పంచ్ తొడసం ఇస్తారీతో పాటు ఘూర్ఖప్పల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి గాయపడ్డారు.
అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి, గాయపడిన వారిని పరామర్శించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.
ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ, ఆపదలో ఉన్నవారికి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మానవతా దృక్పథంపై స్థానికులు



అభినందనలు వ్యక్తం చేశారు.

# నిర్మల్ పోలీసుల భారీ విజయం- నూట పదిహేను సెల్ఫోన్ల రికవరీ

**- రేపటి భైంసా ప్రజావాణి గురువారానికి వాయిదా**



।నిర్మల్, అక్టోబర్13,(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):, నిర్మల్ జిల్లా ప్రజల ఆస్తుల రక్షణే లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు విధానం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పదమూడు లక్షల ఎనభై వేల రూపాయల విలువైన నూట పదిహేను చోరీకి గురైన, పోగొట్టుకున్న సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని మంగళవారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా రక్షకభట శాఖాధికారి జానకి షర్మిల మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం రెండు వేల నాలుగు వందల తొంబై రెండు ఫోన్లను



వెలికితీసి బాధితులకు సురక్షితంగా అందజేసినట్లు వెల్లడించారు. మార్కెట్లు, బస్సు నిలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రజలు తమ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత ఫోన్లు కొనుగోలు చేసేటప్పుడు రశీదు, గుర్తింపు సంఖ్య వివరాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని హెచ్చరించారు. ఫోన్ పోయిన వెంటనే సాంకేతిక ఫిర్యాదుల కేంద్రంలో లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఫోన్ల రికవరీలో ప్రతిభ చూపిన సమాచార సాంకేతిక విభాగాన్ని అధికారులు అభినందించారు. మరోవైపు, అనివార్య కారణాల వల్ల రేపు బుధవారం నాడు భైంసా ప్రాంతీయ కార్యాలయంలో జరగాల్సిన ప్రజా సమస్యల వినతుల స్వీకరణ ప్రజావాణి కార్యక్రమం రద్దయింది. ఈ కార్యక్రమాన్ని ఎల్లుండి గురువారం నాడు యథావిధిగా నిర్వహిస్తారు. ప్రజలు ఈ మార్పును గమనించి గురువారం నాటి కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులు కోరారు.ఈ సమావేశంలో అదనపు రక్షకభట శాఖాధికారి ఉపేందర్ రెడ్డి, రామ్ నిరంజన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### భద్రమారుతి, గృష్ణేశ్వర్ యాత్ర ప్రారంభం!

**- నిర్మల్ డిపో నుండి భద్రమారుతి, గృష్ణేశ్వర్ మరియు గుజరాత్ 6 జ్యోతిర్లింగాల దర్శనానికి ఆర్టీసి బస్సు సేవలు లభ్యం.**

నిర్మల్, అక్టోబర్ 13:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి): ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మల్ ఆర్టీసీ డిపో నుండి భద్రమారుతి, గృష్ణేశ్వర్ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించినట్లు డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు అక్టోబర్ 13న బయలుదేరి ఔండా నాగనాథ్ జ్యోతిర్లింగ దర్శనం అనంతరం, 14న భద్రమారుతి, గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాలు, ఎల్లోర గుహలు, స్థానిక శివాలయం, ఔరంగాబాద్ లోని మినీ తాజ్ మహల్ బిబి కా మక్బరాను ప్రయాణికులు వీక్షించేలా ప్రణాళిక రూపకల్పన చేశారు. సందర్శనల అనంతరం అక్టోబర్ 15న ఉదయం 4 గంటలకు బస్సు తిరిగి నిర్మల్ చేరుకుంటుంది.ప్రయాణికుల ఆదరాభిమానాలతో అక్టోబర్ 27న మధ్యాహ్నం 1:30 గంటలకు 6 జ్యోతిర్లింగాల గుజరాత్ యాత్ర బస్సును పునఃప్రారంభిస్తున్నామని, ఇందులో కేవలం 10 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నందున ఆసక్తి గలవారు వెంటనే 9959226003, 9440018549 నంబర్లలో సంప్రదించి రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు.

# హత్యకు గురైన దళిత యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఇచ్చోడా, అక్టోబర్ 13 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..

బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా చెప్పిన నేతలు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ..



నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామానికి చెందిన దళిత మాదిగ యువకుడు నాతరి సతీష్ ను (25) జూన్ 17న ఓ వర్గానికి చెందిన నలుగురు మరో ఇద్దరు యువకులు కుల వివక్షతతో నమ్మించి పథకం ప్రకారం తీసుకెళ్లి అత్యంత కిరాతకంగా దారుణంగా హత్య చేసి బోత్ కరత్ వాడ ప్రాజెక్టులో శవాన్ని పడేశారు. దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు విచారణ అనంతరం వారిపై హత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, చీటింగ్, నిందితులు ఉద్దేశపూర్వకంగా చంపిన విధానంపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని రిమాండ్ తరలించడం జరిగింది,, ఈ నేపథ్యంలో ఈ ఘటన జరిగి సుమారు నాలుగు నెలలు గడుస్తున్న బాధిత కుటుంబం గతంలో భర్తను కోల్పోయి ఇద్దరు ఆడ కూతుర్లు కలిగిన ఆ తల్లి చేతికి అంది వచ్చిన కొడుకు హత్యకు గురై కడుపుకోత మిగిలింది,, శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఇప్పటివరకు చట్టపరంగా ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన అధికారులు ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరం ఇట్లాంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టరు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి చట్టపరంగా రావలసిన పరిహారం, పునరావాసం, విద్యా, ఉపాధి, అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే ఇప్పటివరకు ఈ ఘటన పై స్పందించకుండా జాప్యం చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గుర్తు చేస్తూ డిమాండ్ చేస్తున్నాము.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణంగా అండగా ఉంటూ వారి పక్షాన జిల్లావ్యాప్తంగా ఆందోళనలతో పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము. పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బార్కుంట సుభాష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గజ్జల శంకర్ మాదిగ, కారెం రవి మాదిగ, సంతోష్ మాదిగ, రోడ్డ గంగన్న, అశోకు, సారంగ రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తమను క్రమబద్ధీకరించాలని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల పోరుబాట






### - 20 ఏళ్లుగా నిరంతరం సేవలు అందిస్తున్నా తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన

నిర్మల్ అక్టోబర్ 13:(నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి):వైద్య ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎమ్) విభాగంలో గడిచిన 20 సంవత్సరాలుగా సుమారు 78 వివిధ కేడర్లలో బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌హెచ్ఎమ్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్మల్‌లో భారీ ధర్నా నిర్వహించారు. ప్రాణాలకు తెగించి నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర బాధాకరమని ఉద్యోగులు వాపోయారు. కరోనా విపత్తు సమయంలో అత్యవసర పరిస్థితుల్లో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యుల నుండి అటెండర్ వరకు విధుల్లో పాల్గొని వ్యాక్సినేషన్, కరోనా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. గర్భిణుల నుంచి వృద్ధుల వరకు సేవలు అందించడంలో, బస్తీ దవాఖానా, పల్లె దవాఖానా, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాము కీలక వారధిగా నిలిచామని పేర్కొన్నారు. తమ సేవలతోనే నీతి ఆయోగ్ విడుదల చేసిన రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రం 11వ స్థానం నుంచి 3వ స్థానానికి చేరుకుందని గుర్తుచేశారు. ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల శాతాన్ని 31 శాతం నుంచి 70 శాతానికి పెంచడంలో, మాతృ మరణాల రేటును 25 నుంచి 19కి, శిశు మరణాల రేటును 15 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంలో తమ పాత్ర కీలకమని వివరించారు. అలాగే 2.98 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలోనూ, జాతీయ స్థాయిలో ఫిట్‌నెస్ ప్రచారంలో 3 కేటగిరీలలో అవార్డులు సాధించడంలో తమ కృషి ఉందన్నారు. హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ వంటి పలు రాష్ట్రాల్లో ఎన్‌హెచ్ఎమ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించారని, అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ, విఆర్ఏ, మెప్మా ఇతర ఉద్యోగుల మాదిరిగానే తమ సేవలను గుర్తించి 78 కేడర్లలోని ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ క్రమబద్ధీకరణ వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అదనపు ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఎన్‌హెచ్ఎమ్ కేడర్ ఫిక్సేషన్ చేసి 100 శాతం వేతనం ఇవ్వాలని, ముందస్తు సమాచారం లేదా సమ్మతి లేకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులను అవుట్‌సోర్సింగ్‌కు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవో 1195ను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి రాష్ట్ర ఆరోగ్య సొసైటీ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించడంతో పాటు ఏటా 5 శాతం ఇంక్రిమెంట్, 2022 నుండి పెండింగ్‌లో ఉన్న 8 శాతం లాయల్టీ బోనస్ విడుదల చేయాలని కోరారు. మహిళా సిబ్బందికి 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ. 20 లక్షల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో తమ నిరసనను మరింత తీవ్రతరం చేస్తామని ధర్నాలో పాల్గొన్న జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

# హిస్టారికల్ విక్టరీ-: నిర్మల్ జిల్లా రెడ్‌క్రాస్ చరిత్రలో సరికొత్త అధ్యాయం!

### - దశాబ్ద కాలం తర్వాత ఏకగ్రీవంగా ఎన్నికైన తొలి జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### - దశాబ్ద కాలం తర్వాత అరుదైన మైలురాయి- నిర్మల్ జిల్లా రెడ్‌క్రాస్ చరిత్రలో సువర్ణాధ్యాయం

### - రాష్ట్రంలోనే ప్రథమంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### - ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ - - నిర్మల్ జిల్లా శాఖ



నిర్మల్ ,అక్టోబర్,13: (నిజం చెపుతాం నిర్మల్ జిల్లా ప్రతినిధి),

తెలంగాణ రాష్ట్రం అవతరించి దశాబ్ద కాలం పూర్తయిన శుభసందర్భాన, నిర్మల్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చరిత్రలో సరికొత్త రికార్డు నమోదైంది. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా రెడ్‌క్రాస్ ఎన్నికలు సంపూర్ణ ఏకగ్రీవంగా జరిగి రికార్డు సృష్టించగా, నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ అద్భుత ఘట్టంలో ఎన్నికల అధికారి కె. సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారి శరత్ బాబు నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు అధికారిక నియామక పత్రాలను అందజేశారు.

ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో జిల్లా మేనేజింగ్ కమిటీ చైర్మన్‌గా గొజ్జ జనార్ధన్, వైస్ చైర్మన్‌గా లింగన్న, కోశాధికారిగా అల్లాడి రవి, రాష్ట్ర నిర్వహణ కమిటీ సభ్యుడిగా సామనపల్లి రాఘవులు ప్రమాణ స్వీకారం చేయగా, కమిటీ సభ్యులుగా అయ్యన్నగారి భూమయ్య, లోలం గంగన్న, ఎం. రాజేశ్వర్, మంచిర్యాల నాగభూషణ్, నాయిడి రమేష్, ముజాయిద్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. సమాజ సేవలో కీలక పాత్ర పోషించే రెడ్‌క్రాస్ నూతన కమిటీకి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ఉద్యోగ వర్గాలు బ్రహ్మరథం పట్టాయి. ఈ కార్యక్రమానికి నిర్మల్ రెవిన్యూ డివిజనల్ అధికారి దేవదాసు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు ప్రాజెక్టు సంచాలకులు నాగవర్ధన్, జిల్లా ఉపాధి కల్పనాధికారి విజయలక్ష్మి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పోతారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుమల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కుడాల రవికుమార్, సహాయ వ్యవసాయాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, రావుల రాంనాథ్‌లతో పాటు అనేకమంది ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు హాజరై నూతన మేనేజింగ్ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.

అనంతరం ఎన్నికల అధికారి నూతన కార్యవర్గానికి పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ, రెడ్‌క్రాస్ సంస్థ యొక్క ఉన్నతమైన ఆశయాలను, సేవా దృక్పథాన్ని వివరిస్తూ తాను కూడా ఈ జిల్లా మేనేజింగ్ కమిటీకి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నిర్మల్ జిల్లాలో మానవీయ, అత్యవసర వైద్య సేవల విస్తరణకు ఈ నూతన కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హాజరైన ప్రముఖులు ఆకాంక్షించారు.

# డిండి లిఫ్ట్‌ను రద్దు చేయాలి.. పాలమూరు రైతాంగాన్ని కాపాడాలి

### ఈ నెల 17న కల్వకుర్తిలో మహాధర్నాను విజయవంతం చేయండి...

### జేఏసీ నాయకుల పిలుపు..



ఇర్విన్, అక్టోబర్ 13 (మెట్రో న్యూస్): డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా ఇర్విన్ గ్రామంలో నిర్మిస్తున్న రిజర్వాయర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ నాయకులు రాజేందర్ రెడ్డి, రాఘవచారి, చెన్నకిష్టయ్య, తిమ్మప్ప, ఖలీల్‌తో పాటు కల్వకుర్తి జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య, సదానందం గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాకు నీటిని తరలించేందుకే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపడుతున్నారని, దీనివల్ల పాలమూరు రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిండి లిఫ్ట్ ప్రాజెక్టును రద్దు చేస్తేనే ఈ ప్రాంత రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం డిండి లిఫ్ట్ ప్రాజెక్టును రద్దు చేసి, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.డిండి లిఫ్ట్ రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 17న కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ ధర్నాకు భూములు కోల్పోతున్న రైతులతో పాటు పాలమూరు ప్రాంత రైతాంగం పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతులు జంగయ్య యాదవ్, బొడ్డు శంకర్, జార్జి రెడ్డి, భూపేష్, తుప్పలయ్య, కొప్పుల శ్రీను, కడారి అల్లాజీ, కడారి కమలేష్,కొప్పుల శివరాజ్, కడారి బుచ్చయ్య, కంచుకట్ల లక్ష్మయ్య,సూదిని అంజన్ రెడ్డి, పందుల లక్ష్మయ్య,గుండె శ్రీశైలం, మామిడి వెంకటయ్య,మాదాసు మొగులయ్య, కేశమోని రామచంద్రం, కడారి మొగులయ్య, కడారి మల్లయ్య, కడారి పర్వతాలు,రాజమోని వెంకటయ్య, రాజమోని రమేష్, రాజమోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్నపేట్ గ్రామంలో కుంకుమార్చన మరియు పుష్పార్చన అభిషేకం





నాగిరెడ్డిపేట్ అక్టోబర్ 13 ( నిజం చెపుతాం ): నాగిరెడ్డి పేట మండలంలోని కిచెన్నపేట్ గ్రామంలో కుంకుమార్చన మరియు లక్ష పుష్పార్చన కార్యక్రమం వేద పండితులు అభిలాష్ శర్మ, అరుణ్ శర్మ గారిచే నిర్వహించడం జరిగింది. కుంకుమతో పూజించడం ఇది హిందూ సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన సౌభాగ్యాన్ని ప్రసాదించే పూజగా భావిస్తారు. అమ్మవారి అష్టోత్తర శత నామావళి 108 నామాలు లేదా సహస్ర నామావళి చదువుతూ కుడి చేతిలో ఉంగరం వేలు మధ్య వేటితో కుంకుమను తీసుకొని దేవత మూర్తి పాదాల నుండి శిరస్సు వరకు లేదా పాదాల వద్ద భక్తితో సమర్పించాలి. కుంకుమ, పసుపు, అక్షంతలు, పూలు, దీపం, అగరబత్తులు మరియు నైవేద్యం ప్రతి పౌర్ణమి నవరాత్రి ఉత్సవ సమయాల్లో లేదా ప్రత్యేక కోరికల నెరవేర్పు కోసం ఈ పూజ చేస్తారు. ఇంట్లో కుంకుమార్చన చేయడం వల్ల సానుకూల శక్తి పెరిగి ఆశ్చర్యాలు మరియు కుటుంబ సౌభాగ్యం కలుగుతాయని నమ్ముతారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు, దుర్గ మాత కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సిరికొండ మధుసూదనాచారి కి జన్మదిన శుభాకాంక్షలు.

### కంజర్ల కృష్ణమూర్తి చారి.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఆయనను కలిసి ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రజాసేవలో మధుసూదనాచారి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కృష్ణమూర్తి చారి ఆకాంక్షించారు.



# తాండూర్ గ్రామంలో మూడవరోజు శాకంబరిదేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



నాగిరెడ్డిపేట్ అక్టోబర్ 13 ( నిజం చెపుతాం ) : నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూరు గ్రామంలో మూడవరోజు శాకంబరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. వేద పండితులు అభిలాష్ శర్మ, అరుణ్ శర్మ గాలిచే పూజలు నిర్వహించబడ్డాయి. హిందూ పురోనాల ప్రకారం శాకంబరి దేవి సృష్టి పోషణకు వృక్ష సంపదనకు ఆహారానికి అధిష్టాన దేవత ఆమెను ఆదిపరాశక్తి యొక్క అత్యంత కరుణామయ అవతారంగా భావిస్తారు. శాకం అంటే ఆకుకూరలు / కూరగాయలు బరి అంటే పోషించేది అని అర్థం. దేవి భాగవతం మార్కండేయ పురాణాల ప్రకారం ఈ అవతార విశిష్టత మరియు కథ కింది విధంగా ఉంది. పూర్వం హిరణ్యకశికుని ఫంక్షన్లో దుర్గముడు అనే రాక్షసుడు ఉండేవాడు. వాడు బ్రహ్మ దేవుని గురించి 1000 సంవత్సరాలు ఘోర తపస్సు చేసి భూలోకంలో ఉన్న వేదాలను వేద మంత్రాలను అపహరించాడు. వేదాలు అంతర్ధం కావడంతో బ్రాహ్మణులు యజ్ఞాయాల మరిచిపోయారు. దేవతలకు శక్తులు క్షమించాలి. దీనివల్ల భూమిపై వందేళ్ళ పాటు అనావృష్టి ఏర్పడి నదులు ఎండిపోయి తీవ్రమైన కరువు కాటకాలు వచ్చాయి. తాగడానికి నీరు తినడానికి తిండి లేక సమస్త జీవకోటి అలమటించిపోయింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై మొక్కును తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు, దుర్గ మాత కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# తాండూరు గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

### - సర్పంచ్ భూమా యాద గౌడ్

నాగిరెడ్డిపేట్ అక్టోబర్ 13 ( నిజం చెపుతాం ): నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ భూమా యాద గౌడ్ తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడల వద్ద బతుకమ్మ ఆడేందుకు స్థలాన్ని చదును చేసి నిమర్జనం చేసే కట్ట వద్ద ముళ్ళ పొదలను తొలగించి డోజర్ సహాయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమ యాద గౌడ్, ఉప సర్పంచ్ అభిషేక్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా నాణ్యత, పర్యావరణ

# పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం)ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 14న నిర్వహిస్తారని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా తెలిపారు. 1970 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఐ ఈ సి ఐఎస్ఓ ఐ టి యు, సంస్థలు, భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో ప్రమాణాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. 2026 సంవత్సర నినాదం,,షేర్ఇట్ విజన్ ఫర్ ఏ బెటర్ వరల్డ్,, అని, మెరుగైన ప్రపంచ నిర్మాణానికి నాణ్యతా ప్రమాణాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు వినియోగం, పరిశ్రమలు, పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడే కాలుష్యంతో పాటు ప్లాస్టిక్ వినియోగం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కాలుష్యాన్ని తగ్గించేందుకు సౌర, పవన, జల విద్యుత్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రత్యామ్నాయ ఉత్పత్తులు సరసమైన ధరలకు, నాణ్యమైన సేవలతో ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు వినియోగించే ప్రతి వస్తువులో నాణ్యతా ప్రమాణాలు



పాటించాలని, సురక్షితమైన ఉత్పత్తులు, నమ్మకమైన సేవలు, పారదర్శకమైన వాణిజ్యం ద్వారానే మెరుగైన భవిష్యత్తును నిర్మించగలమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగదారుల హక్కుల రక్షణకు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులంతా ఏకమై నాణ్యతా ప్రమాణాల అమలుకు కృషి చేయాలని శంకర్ లాల్ చౌరసియా పిలుపునిచ్చారు.

## కాశీపట్నం ఎస్సీ వీధి డ్రైనేజీలు శుభ్రం చేయాలి

**ఏడాది నుండి ఎస్సీ వీధి డ్రైనేజీల్లో ఉన్న చెత్త చెదారం పెరికిపోయి వీధుల్లో దుర్వాసన.**

**డ్రైనేజీల్లో నిలువ ఉన్న కుళ్ళి నీరు పెరికిపోయిన దోమలు రోగాల బారిన పడిన ఎస్సీ వీధి గ్రామస్తులు.**

**ఎస్సీ వీధి డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని సి.పి.ఎం పార్టీ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కాకర.సింగులు డిమాండ్:**



అనంతగిరి, నిజం చెపుతాం ( న్యూస్) అక్టోబర్14 : అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో ఉన్న ఎస్సీ, రెల్లి వీధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని డ్రైనేజీల్లో ఉన్న చెత్తాచెదారం ఎత్తి ఆ వీధి ప్రజలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఎం పార్టీ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కాకర. సింగులు మాట్లాడుతూ ఎస్సీ (రెల్లి వీధి ) లోఉన్న డ్రైనేజీల్లో చెత్త చెదారం పెరికిపోయి ఎక్కడబడితే అక్కడ డ్రైనేజీల్లో కుళ్ళి నీరు నిల్వ ఉండడంతో వీధుల్లో దుర్వాసన వేయడంతో పాటు, డ్రైనేజీ నీటిగుంటలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ఉండడం వలన ఎస్సీ వీధి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలో కూడా ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారం పెరిగిపోయి వీధులు అపరశుభ్రంగా ఉన్నాయని అన్నారు. ఈ అపరశుభ్రత అంతటికీ కారణం గ్రామాలలోపంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లేక నిర్లక్ష్యం వహించడమే దీని అంతటికీ కారణమని తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి,సంబంధిత అధికారులు ఎస్సీ (రెల్లి వీధిలో) పర్యటన చేసి డ్రైనేజీల్లో పెరికిపోయిన చెత్తాచెదారం, తొలగించి డ్రైనేజీల్లో నీరు నిలవ లేకుండా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకుంటారని కోరారు. లేనియెడల గ్రామ సచివాలయం వద్ద ఎస్సీ వీధి ప్రజలతో ఆందోళన నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీపట్నం పంచాయతీ టీ.డీ.పీ ప్రధాన కార్యదర్శి గేదెల. అంగరయ్య, ఉపాధ్యక్షులు రాల్లపూడి. ఎర్రి బాబు సి.పి.ఎం పార్టీ కాశీపట్నం పంచాయతీ జోన్ బాధ్యులు గ రిడిపల్లి. దేముడు రాళ్లపూడి.తిరుమల బంగారు. లక్ష్మి వెంగళ.సత్యవతి రాళ్ళపూడి. కనకమహాలక్ష్మి జర్ర.లక్ష్మి సోము. బంగారమ్మ పొడుగు.సన్యాసమ్మ కల్లూరి. పద్మ పెంటకోట.మహాలక్ష్మి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపనకు

# గడ్కరీకి ఆహ్వానం

**- రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయండి - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రులు కోమటిరెడ్డి,జూపల్లి, ఎంపీ మల్లు రవి, వినతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 13 (నిజం చెపుతాం) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. రాష్ట్రానికి అవసరమైన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలు సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు.





### హైబ్రిడ్ బ్రిడ్జితో రెండు రాష్ట్రాల అనుసంధానం బలోపేతం

జాతీయ రహదారి 167కేపై కృష్ణా నదిపై నిర్మించనున్న హైబ్రిడ్ కేబుల్-స్టేయిడ్, సస్పెన్షన్ తరహా ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కోరగా.. కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకారం తెలిపారు.

ఈ వంతెన నిర్మాణంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య అంతర్రాష్ట్ర అనుసంధానం మెరుగుపడటంతోపాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి మధ్య 80 కి.మీ ప్రయాణ దూరం తగ్గి, సుమారు 3 గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని వివరించారు.

### సోమశిల ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక శోభ

ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఈ వంతెన నిర్మాణం దోహదపడుతుందని, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిల.. ఆధ్యాత్మిక, పర్యాటక హబ్ గా వృద్ధి చెంది, తెలంగాణలో ఒక మైలురాయిగా నిలవనుందని తెలిపారు. కృష్ణా నది, శ్రీశైలం జలాశయ బ్యాక్‌వాటర్స్, నల్లమల అటవీ ప్రాంతం మధ్య ఉన్న సోమశిల.. ప్రకృతి పర్యాటకానికి విశేష అవకాశాలున్న ప్రాంతం. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడితే పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని, బోటింగ్, పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు స్థానికంగా హోటళ్లు, రవాణా, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మెరుగైన రహదారి అనుసంధానం కీలకం కానుందని మంత్రులు వివరించారు.

### జాతీయ రహదారిగా మార్చండి

రాష్ట్రంలో సుమారు 225 కి.మీ. మేర ప్రతిపాదించిన రహదారి మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రులు కోరారు. పుల్లూరు (ఎన్‌హెచ్-44) నుంచి ఆలంపూర్- జటప్రోలు- పెంట్లవెల్లి - కొల్లాపూర్- లింగాల- అచ్చంపేట- డిండి (ఎన్‌హెచ్-765) - దేవరకొండ (ఎన్‌హెచ్-167) - మల్లేపల్లి మీదుగా నల్గొండ (ఎన్‌హెచ్-565) వరకు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేయగా.. నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.ఈ రహదారి అభివృద్ధితో ఇప్పటికే ఉన్న జాతీయ రహదారులతో అనుసంధానం మెరుగుపడటంతోపాటు ప్రయాణ సమయం, రవాణా వ్యయాలు తగ్గుతాయని వారు వివరించారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్య కార్యకలాపాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్య సేవలను సులభతరం కావడంతోపాటు పర్యాటక ప్రాంతాలకు రాకపోకలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

### శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కొత్త డీపీఆర్

హైదరాబాద్--శ్రీశైలం ఎన్ హెచ్-765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి చేసిన విజ్ఞప్తిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త డి పి ఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గడ్కరీని కలిసిన వారిలో ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ అధికారులు, రాష్ట్ర అధికారులు ఉన్నారు.

## కడియం కాపు ఐక్య వేదిక 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం



తూర్పుగోదావరి జిల్లా.. (కడియం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 13..నిజం చెపుతాం న్యూస్ కడియం మండలం మురమండ గ్రామంలో గతనెలలో గ్రానైట్ రాళ్ళు దిగుమతి చేస్తున్న సమయంలో తుమ్మలపల్లి బాలు సాయి అనే యువకుడి పై రాళ్ళు పడడంతో రెండు కాళ్ళు ఫ్రాక్చర్ కావడం తో ఆపరేషన్ జరిగి విశ్రాంతి తీసుకుంటున్న బాలు సాయి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబానికి కడియం మండల కాపు ఐక్య వేదిక ఫౌండర్ ఆదిమూలం సాయిబాబా మురమండ కి చెందిన ఐక్య వేదిక సభ్యులు యర్రంశెట్టి వీరబాబు ద్వారా విషయం తెలుసుకున్న సాయిబాబా కడియం మండల కాపు ఐక్య వేదిక వాట్సాప్ గ్రూపు ద్వారా సేకరించిన సొమ్ము 70 వేల రూపాయలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి నగదు మంగళవారం 70 వేల రూపాయలను అందచేసారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఈ సహాయ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.బాధిత కుటుంబం తో పాటు గ్రామస్తులు స్థానికులు కాపు ఐక్య వేదికకు సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిమూలం సాయిబాబా,యర్రంశెట్టి వీరబాబు, పొట్టిలంక మామాజీ,మోతుకూరి రాము, సలాది నాగేశ్వరావు,అడబాల రామకృష్ణ, కేబుల్ నాగు, వెంకటేశ్వరావు సుంకర శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పిల్లా వెంకట్రావు, బొప్పన సత్తిబాబు, బీరా రాజు, పెంటయ్య, ఉలుసు శీను, చాపా విజయ్ తదితరులు పాల్గొన్నారు

## సింగారం గ్రామంలో భూముల రీ-సర్వే పరిశీలించిన అడిషనల్ కలెక్టర్





బయ్యారం:అక్టోబర్ 13.(నిజం చెపుతాం )బయ్యారం మండలం సింగారం రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులను అడిషనల్ కలెక్టర్ కే.అనిల్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించి,అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సింగారం రెవెన్యూ పరిధిలో భూములు కలిగి ఉన్న రైతులు,అలాగే సర్వే జరిగే ప్రాంతం చుట్టుపక్కల ఉన్న రైతులు కూడా తప్పకుండా అక్కడికి రావాలని కోరారు.సర్వే టీమ్‌కు తమ భూముల సరిహద్దులను చూపించి,ఈ రీ-సర్వే ప్రక్రియ విజయవంతం కావడానికి రైతులందరూ పూర్తిగా సహకరించాలని పిలుపునిచ్చారు. భూముల రీ-సర్వే చేయడం ద్వారా ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం తహశీల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్, సర్వేయర్లు,జీపీఓ,లైసెన్స్‌డ్ సర్వేయర్లు,సరిహద్దు గ్రామ కృష్ణాపురం రైతులు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రి దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి గ్రీన్ సిగ్నల్

**-భక్తులకు మరిన్ని వసతులు.. 23 ప్రతిపాదనలకు ఆమోదం**

**-కళ్యాణ మండపం, రంగమంటపం నిర్మాణాలకు ఆమోదం**

**-వేద మహాసభలకు రూ.13.66 లక్షలు మంజూరు**

యాదగిరిగుట్ట, అక్టోబర్ 13 (నిజంచెపుతాం)యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అభివృద్ధికి ధర్మకర్తల మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. మంగళవారం దేవస్థాన చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పాలక మండలి సమావేశంలో 17 అజెండా, ఆరు టేబుల్ అజెండా అంశాలు.. మొత్తం 23 ప్రతిపాదనలకు ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది.1500 మంది భక్తులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించేలా ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా విశాలమైన కళ్యాణ మండపం నిర్మించనున్నారు. ఈ పనుల ప్రారంభానికి సంబంధిత సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. హెచ్ఏఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో సంస్కృత విద్యాపీఠానికి శాశ్వత భవనం నిర్మించేందుకు ఎంఓయూ కుదుర్చుకోవాలని నిర్ణయించారు.అన్నదాన సత్రం వద్ద షెడ్, స్టెయిన్‌లెస్ స్టీల్ క్యూ లైన్లు, కొండపైన ఉచిత పాదరక్షల భద్రపరిచే కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. దాతల సహకారంతో పాతగుట్ట ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడంతోపాటు రాయిగిరి వద్ద కొత్త ఆర్చిగేటు, ప్రధాన ఆలయంలో రంగమంటపం నిర్మాణానికి మండలి ఆమోదం తెలిపింది.ఈ నెల 28 నుంచి నవంబర్ 1 వరకు నిర్వహించనున్న తెలంగాణ వేద విద్వాన్ మహాసభల ఏర్పాట్లకు రూ.13.66 లక్షలు మంజూరు చేశారు. నవంబర్ 20 నుంచి 22 వరకు కార్తీక ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సిబ్బంది,




పెన్షనర్లకు పెంచిన కరువు భత్యం (డీఏ), కరువు ఉపశమనం (డీఆర్) మంజూరుకు కూడా ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన బోర్డు సభ్యులు విజయేందర్ గౌడ్, ఈశ్వరమ్మ యాదవ్, మల్లయ్య,స్వాతి, రాఘవేంద్రరావు, లక్ష్మీనారాయణ నాయక్ ఎక్స్ అఫీసియో సభ్యులు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఈవో భవాని శంకర్, ప్రధానార్చకులు కందూరి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ శివాజీ యూత్ ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం



పర్వతగిరి, నిజం న్యూస్ మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు అమ్మవారి అలంకరణ పూజ కార్యక్రమం తో పాటు దూప తండా గ్రామపంచాయతీ పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ నాగన్న ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది సుమారు క్వింటా రైస్ తో భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అన్నారం గ్రామ ప్రజలు మరియు ధూప తండా గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు అన్నారం గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టిన బానోత్ నాగన్నను అన్నారం సర్పంచ్ ధూప తండా సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ డి .తిరుపతి నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు గుండ మణికంఠ, బుర్ర అఖిల్ ,షాబీర్ , మనీ రాజేష్, యూత్ సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భవాని మాత మహా అన్నదాన కార్యక్రమం

### అన్నదానం మహాదానం- అన్నం పరబ్రహ్మ స్వరూపం

శాయంపేట అక్టోబర్ 13 (నిజం చెబుతాం )న్యూస్
మండల కేంద్రంలో గ్రామ బొడ్రాయి దగ్గర మూడవరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మ జై భవాని కొలువై ఉండగా శ్రీ భవాని మాత అమ్మ వారి ఆశీస్సులతో మాజీ స్పీకర్ తొలి శాసనపతి సిరికొండ మధుసూదన చారి జన్మదినం సందర్భంగా శాయంపేట గ్రామపంచాయతీ పదవ వార్డ్ నెంబర్ మారపెల్లి ప్రియాంక - సుమన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ దాత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు
అమ్మవారి కృపతో ఈ పవిత్ర అన్నదానం కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని.





అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని భవాని దీక్ష తీసుకున్న భక్తులు సాదు నాగరాజు మరియు వారి బృందం మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శాయంపేట మండలం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సింగరేణికి బకాయిలు చెల్లించకుంటే జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బొగ్గు, విద్యుత్ సరఫరాను అడ్డుకుంటాం

### విద్యుత్ సౌధ ముట్టడి కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య,రాజ్ కుమార్.




రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)
సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కోలు బొగ్గు మరియు విద్యుత్ వాడుకున్న బకాయిలు రూ.59 వేల కోట్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధను ముట్టడించి అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.బకాయిలు చెల్లించకుంటే జెన్‌కో, ట్రాన్స్‌కోలకు బొగ్గు,విద్యుత్ సరఫరాను అడ్డుకుంటామని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు హెచ్చరించారు.విద్యుత్ సౌధ ముట్టడి అనంతరం వారు మాట్లాడుతూ,సింగరేణికి చెందిన కోట్లాది రూపాయల బకాయిలను చెల్లించాలని గత కొన్ని సంవత్సరాలుగా ఏఐటీయూసీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టి డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి బాకీ లేకుండా ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లించేదని, కానీ 2014లో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏర్పడ్డ అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ జోక్యం చేసుకొని సింగరేణికి బొగ్గు,విద్యుత్ వాడుకొని రూ.26 వేల కోట్లు చెల్లించకుండా బకాయిలు పెట్టిందని వారు ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాన్నే అనుసరించి సింగరేణికి బకాయిలు చెల్లించకుండా రూ.59 వేల కోట్లు బాకీ ఉందని, ఎన్నోసార్లు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా పట్టించుకోకపోవడంతో బకాయిల వసూలు కోసం విద్యుత్ సౌధ ను ముట్టడించడం జరిగిందని వారు పేర్కొన్నారు.సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 59 వేల కోట్ల బకాయిలు వసూలు కాకపోవడం వల్ల సింగరేణిలో డబ్బులు లేక పనిముట్లు,సేఫ్టీ మెటీరియల్ లేక కార్మికులు అనేక ఇబ్బందులతో బొగ్గు ఉత్పత్తి చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మెషినరీ లేకపోవడం వల్ల ఉన్న మెషినరీ పాతబడి తరచూ బొగ్గు ఉత్పత్తిలో బ్రేక్‌డౌన్ అవుతోందని,దీనివల్ల బొగ్గు ఉత్పత్తి ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సింగరేణికి బాకీ పడిన రూ. 59 వేల కోట్లను వెంటనే చెల్లించే విధంగా జెన్‌కో, ట్రాన్స్‌కోలను ఆదేశించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెన్ కో,ట్రాన్స్ కోలకు బొగ్గు,విద్యుత్ సరఫరాను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యూసఫ్,నరసింహ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు మిర్యాల రంగయ్య, మడ్డి ఎల్లాగౌడ్, ముస్కె సమ్మయ్య, ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు,ఎస్. వెంకట్ రెడ్డి,ఎం.ఏ.గౌస్, మానాల శ్రీనివాస్,సానా జలపతి,కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్,నాయిని శంకర్,బండి మల్లేష్,ఇజ్జగిరి రాజు,గొడిశల నరేశ్,ఊరడి అంజన్న,ఉప్పులేటి తిరుపతి, బుడిమె సమ్మయ్య, కొత్త రాజయ్య,సదా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింత నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం శ్రమదానం

పర్వతగిరి, నిజం న్యూస్
చింత నెక్కొండ గ్రామపంచాయతీ అంతర్గత రహదారుల పరిశుభ్రతకై చింత నెక్కొండ హితకారిణి సేవా సంఘ వ్యవస్థాపకులు ఘటిక మల్లయ్య ఆధ్వర్యంన శ్రమదానం చేయనైనది. ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదుదుల రమేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
అలాగే గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ సార్,11వ వార్డు మెంబర్ లాక రమేష్, చౌటపల్లి ఫ్యాక్సడైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట నర్సయ్య,హితకారిణి సేవా సంఘం చింత నెక్కొండ బ్రాంచ్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ దబ్బేట నరసింహులు,ఘటిక స్వామి,నాగెల్లి ఉప్పలయ్య,దబ్బేట రత్నం,శేఖర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
సర్పంచ్ మాట్లాడుతూ ఇతకారిని సేవా సంఘ శ్రమదాన కార్యక్రమాన్ని స్వాగతం పలుకుతూ శ్రమదాన కార్యక్రమం చేపట్టడం అర్హనీయమని పేర్కొన్నారు. హితకారిణి సేవా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఘటిక మల్లయ్య మాట్లాడుతూ చింత నెక్కొండ గ్రామంలో పారిశుద్ధ్య విషయం గా గ్రామపంచాయతీ, స్వచ్ఛంద




సంస్థలు, యువజనులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యపరిచి ఎప్పటికప్పుడు రహదారులపై పేరుకుపోయిన చెత్తాచెదారం,మట్టి కుప్పలను,తదితర ఆటంకాలను తొలగించుకొని గ్రామ పరిశుభ్రతకై పాటుపడాలని పిలుపునిచ్చారు.

# మానవతా దృక్పథం చాటుకున్న గ్రామ సర్పంచ్.

### క్వింటల్ బియ్యం, దుస్తులు పంపిణి

### గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్



వేలేరు 13(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం శాలపల్లి గ్రామంలో ఆంధ్రా నుంచి వలస వచ్చి మద్దెల వాగు అయ్యగారు బావి వద్ద బొగ్గుకట్టెలు కాల్చుకొని జీవనం కొనసాగిస్తున్న వలస కార్మికులు, సుబ్బరాయుడు,నారాయణమ్మ, దంపతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని,ఈ మధ్యనే ఆ దంపతుల కుమారుడు చనిపోయి పుట్టెడు దుఃఖం లో ఉన్న బొగ్గు కార్మికుల విషయాన్ని తెలుసుకొని,, ఈ రోజు మానవతా హృదయంతో పరామర్శించి వారికి 1 క్వింటాల్ బియ్యం,,నిత్యావసర వస్తువులు,,దంపతులకు ఇరువురికి బట్టలు,అందజేసి ఓదార్పు కలిగించిన శాలపల్లి గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగోల్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు,పోతారబోయిన సతీష్,వార్డు సభ్యులు దేవరాజుల వెంకటేష్,,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మండల కొమురయ్య, అజ్మీరా భద్రు, అజ్మీరా శంకర్,,భూక్యా చంద్రు, అజ్మీరా రమేష్, కనుకం రాజయ్య పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అన్నారం పల్లవి హైస్కూల్ విద్యార్థినుల అద్భుత ప్రతిభ









పర్వతగిరి, నిజం న్యూస్
నిజామాబాద్‌లో 10 వా తేదీ నుండి 12 వరకు జరిగిన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి మినీ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లాకు మూడో స్థానం
వరంగల్ జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన పల్లవి హైస్కూల్ ముగ్గురు విద్యార్థినులు
పతకాలు, ప్రశంసాపత్రాలు, ట్రోఫీ సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిన చిన్నారులను
కీలక పాత్ర పోసించిన కోచ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపిన పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి, మహేందర్, రమేష్, అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,మరియు తల్లిదండ్రులు.

# శాయంపేట మండల కేంద్రంలో సిరికొండ పుట్టినరోజు వేడుకలు







### బాణాసంచాలతో శాయంపేట మెయిన్ రోడ్ లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు..

శాయంపేట అక్టోబర్ 13 (నిజం చెబుతాము)న్యూస్
శాయంపేట మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రం రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయటం జరిపించారు
జన్మదిన సందర్భంగా తల్లి దివ్యంగుల సేవాసమితి నాయకులు గజ్జి శంకర్ మూడు కుట్టుమిషన్లు ఇరవై రైలు పాస్లు ఇరవై చేతి కర్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు
ప్రజాసేవలో మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు అనంతరం శాంపేట మెయిన్ రోడ్ లో టపాసులతో మాజీ స్పీకర్ కు పుట్టినరోజు వేడుకలు జరిపించారు ఈయొక్క కార్యక్రమంలో ఆదిరెడ్డి,గణేష్,సుధా వెంకటేశ్వర్లు, బగ్గీ రమేష్, అశోక్,మగ్దూన్ పాషా, కుమారస్వామి, రమణ రెడ్డి, జై , రాకేశ్, ప్రభాకర్,శంకరయ్య, పాపారావు,మహేందర్, రవీందర్ రెడ్డి,విజయరావు,శ్రీనివాస్,రాజమోహమ్మద్, గ సాయి,గోపి,శ్రీశాంత్, తదితరులు పాల్గొన్నారు

# టాస్క్‌ఫోర్స్ చాకచక్యంగా దాడి.. అక్రమంగా తరలిస్తున్న పశువుల అడ్డగింత

### 11 ఆవులు,రెండు వాహనాలు స్వాధీనం

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)ములుగు జిల్లా నుంచి కరీంనగర్ పట్టణానికి అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మంథని మండలం లక్కేపల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టింది.
ఈ సందర్భంగా పశువులను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు.వాహనాల్లో తరలిస్తున్న 11 ఆవులను,అలాగే ఒక మహీంద్రా క్యాంపర్,ఒక అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.
స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు 11 ఆవులు
మహీంద్రా క్యాంపర్ టీ ఎస్ 05 యూ ఏ 8482.
అశోక్ లేలాండ్ బడా దోస్త్ టి ఎస్ 30 టీ 5371.
నిందితుల వివరాలు:
1.ఇస్లావత్ సోమన్న,తండ్రి: హుస్సేన్,వయస్సు:45 సంవత్సరాలు,మల్లంపల్లి గ్రామం,ములుగు జిల్లా.



2.ఎం.డి.తుఫాన్,తండ్రి: బుడెన్‌సాబ్,వయస్సు:37 సంవత్సరాలు,మల్లంపల్లి గ్రామం,ములుగు జిల్లా.
స్వాధీనం చేసుకున్న పశువులు,వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.
అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# పోలీస్ వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు..

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)పోలీస్ వాహనాల పనితీరు,నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.
మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను కమిషనర్ పరిశీలించారు. కమిషనరేట్ కార్యాలయంలో వాహనాలను స్వయంగా తనిఖీ చేసి,వాటి కండిషన్‌ను పరిశీలించారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా,అత్యవసర సమయాల్లో వెంటనే వినియోగించుకునే విధంగా సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అందించే పోలీస్ సేవలకు ఎలాంటి అంతరాయం





కలగకూడదని స్పష్టం చేశారు.
ప్రతి వాహనంపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండిషన్‌లో ఉంచాలని సూచించారు.
వాహనాల సర్వీసింగ్,టైర్లు, బ్రేకులు,లైట్లు,ఇంజిన్ తదితర ముఖ్యమైన అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.
పోలీస్ వాహనాలను అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో మంచి కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లను గుర్తించి, వారికి రివార్డులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో పోలీస్ వాహనాల నిర్వహణ కీలకమని,అధికారులు మరియు సిబ్బంది దీనిని బాధ్యతగా తీసుకుని విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.



# సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన..







### కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..

### సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా..

### కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్..

### 15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి చర్యలు..

రామగుండం అక్టోబర్ 13, (నిజం న్యూస్)
సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా.
సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించడం ద్వారా వారి శ్రమకు తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మొత్తం రూ.1,754 కోట్ల లాభాల నేపథ్యంలో కార్మికులకు 34 శాతం వాటాను ప్రకటించారు. సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా అందించడం వారి కష్టానికి తగిన గౌరవాన్ని అందించడమే కాకుండా,వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు కూడా దోహద పడనుంది.
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సైతం ప్రభుత్వం శుభవార్త అందించింది.కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించడం ద్వారా వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది.సంస్థ అభివృద్ధిలో రెగ్యులర్ కార్మికులతో పాటు,కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కూడా కీలకమని గుర్తిస్తూ వారికి ప్రయోజనాలు కల్పించే దిశగా నిర్ణయాలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.
ఒక్కో ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందనుంది అని దసరా బోనస్ రూ.1,10,250 చొప్పున ప్రకటించిన సంగతి తెలిసిందే..
కార్మికుల సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం
సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన సొంతింటి కలను సాకారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కార్మికులు,వారి కుటుంబాలు మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించేందుకు అవసరమైన సంక్షేమ చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించింది. కార్మికుల ఆర్థిక భద్రతతో పాటు నివాస సదుపాయాల కల్పన కూడా ప్రభుత్వ లక్ష్యాల్లో భాగమని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది.

### 15 రోజుల్లో పెండింగ్ ఉద్యోగాల సమస్యకు పరిష్కారం

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న వారసత్వ ఉద్యోగాల సమస్యపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గ కీలక ప్రకటన చేశారు. విజిలెన్స్ విచారణలు, పెండింగ్ కేసుల కారణంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.
ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి,15 రోజుల్లో ఉద్యోగాల కల్పనకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించడం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆశలు నింపింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
విజిలెన్స్ కేసులు పెండింగ్.లో ఉండటంతో ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న కార్మికుల పిల్లలకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఊరట కల్పించేందుకు ఈ చర్యలు ఉపయోగ పడనున్నాయి.
కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత
సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తూ వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉంది. బొగ్గు ఉత్పత్తి నుంచి విద్యుత్ రంగం వరకు సింగరేణి కార్మికుల శ్రమ ఎంతో కీలకమైనది. అలాంటి కార్మికుల సంక్షేమం,వారి కుటుంబాల భవిష్యత్తు, ఉద్యోగాల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది.
కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయాలు,పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు సింగరేణి ప్రాంత ప్రజలకు ఎంతో ప్రాధాన మైనవిగా,నిలవ నున్నాయి.
సింగరేణి కార్మికులకు లాభాల వాటా,కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, సొంతింటి కల సాకారానికి హామీ, పెండింగ్ ఉద్యోగాల సమస్య పరిష్కారానికి చర్యలు వంటి ప్రకటనలు కార్మిక కుటుంబాల్లో సానుకూల ఆశలు కల్పిస్తున్నాయి. కార్మికుల సంక్షేమం, యువతకు ఉపాధి, కుటుంబాలకు భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలపై సింగరేణి ప్రాంత ప్రజలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# దసరా,బతుకమ్మ పండుగల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఇళ్ల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దు

### గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ .ప్రసాద్ రావు




రామగుండం అక్టోబర్ 13,( నిజం న్యూస్)దసరా సెలవులు, బతుకమ్మ పండుగల నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్ల భద్రత,పిల్లల రక్షణ,సైబర్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు సూచించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే అవకాశాన్ని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు సంచరించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ.. బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలి.
ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా సూచనలు
ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
దసరా సెలవులకు సొంత ఊర్లకు వెళ్లే ముందు ఇంటి తలుపులు,కిటికీలు సక్రమంగా తాళం వేసి ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలి.
బతుకమ్మ ఆడేందుకు లేదా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు ఇంటి భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు.
ఇంట్లో విలువైన వస్తువులు,నగదు, బంగారు ఆభరణాలను బహిరంగంగా కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదు.
ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని తెలియని వ్యక్తులకు తెలియజేయకూడదు.
అనుమానాస్పద వ్యక్తులు,నంబర్ ప్లేట్ లేని వాహనాలు లేదా అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
కాలనీలు, అపార్ట్‌మెంట్లు,వీధుల్లో నివసించే ప్రజలు పరస్పరం అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద కదలికలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి.
సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది.
ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంటిముందు,ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.
తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచకూడదు. బ్యాగులు,పర్సులు, సెల్‌ఫోన్లను ఎల్లప్పుడూ తమ ఆధీనంలోనే ఉంచుకోవాలి.
ప్రయాణ సమయంలో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలి.
దొంగతనం జరిగిన సందర్భంలో స్వయంగా ప్రమాదంలో పడకుండా పోలీసులకు సమాచారం అందించి,వారి సహాయం పొందాలి.
పండుగల సమయంలో ప్రజల భద్రతకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.చిన్నపాటి నిర్లక్ష్యం కూడా దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు,సైబర్ మోసాలకు కారణమయ్యే అవకాశం ఉంది.కాబట్టి భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి.
ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యతప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని, కుటుంబ సభ్యులందరితో దసరా,బతుకమ్మ పండుగలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరుతూ..మీ ఎన్ ప్రసాద్ రావు టూ టౌన్ సిఐ.

# వేములవాడ బతుకమ్మ పండుగ వేళ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

### ప్రతి వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించిన.

### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు.



వేములవాడ అక్టోబర్ 13 ( నిజంచెపుతాం )ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు గారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, వీధుల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు,బతుకమ్మ పండుగను ప్రజలందరూ పరిశుభ్రమైన వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పట్టణ పరిశుభ్రతలో ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ స్వచ్ఛ ఆటో లకు ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి అని నిర్దేశిత ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని ప్రజల సహకారం ఉంటేనే పట్టణం మరింత పరిశుభ్రంగా ఉంటుందని వారన్నారు,వారి వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# వేములవాడలో అప్రకటిత విద్యుత్ కోతలు

### ప్రజలకు తప్పని ఇబ్బందులు.

వేములవాడ, అక్టోబర్ 13 ( నిజంచెపుతాం )వేములవాడ పట్టణంలోని వేణుగోపాల స్వామి వీధి, టెంపుల్ రోడ్, కుమ్మరిగుడి, పాత కూరగాయల మార్కెట్, మటన్ మార్కెట్ ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కరెంటు నిలిపివేయడంతో ఇంటి పనులు, వృత్తి, ఉద్యోగాలకు ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతుల కారణంగా కోతలు విధిస్తున్నట్లు అధికారులు చెబుతున్న నేపథ్యంలో, కనీసం ముందస్తు సమాచారం ఇవ్వాలని, మరమ్మతులు త్వరగా పూర్తిచేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు.




# అమ్మవారి అనుగ్రహం. చల్లని చూపు.. ప్రజలందరిపై ఉండాలి

### చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి ఏర్పాటు చేసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చల్మెడ లక్ష్మీనరసింహారావు.



వేములవాడ అక్టోబర్ 13 ( నిజంచెపుతాం )దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి, ప్రజలందరిపై దుర్గామాత కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.
దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచ్ లు కాపిల్ల శంకర్, పోతరాజు భారతి-నగేష్, సీనియర్ నాయకులు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, దప్పుల అశోక్, చిలకపెంటయ్య, రమేష్ గౌడ్, సమీర్ ఆశిరెడ్డిపల్లి నాయకులు బోజ్జ దేవరాజు, ఏక్కల దేవి మహేందర్, బత్తుల కమలాకర్, ప్రసాద్ , దుమ్ము ఆనంద్, ఇస్మాయిల్, రమేష్, తిరుపతి పటేల్, మల్లయ్య, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేములవాడ పట్టణ మైనార్టీ అధ్యక్షులకు చిరు సత్కారం



వేములవాడ అక్టోబర్ 13 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు షాహీద్ పాషా మరియు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ నియమతులైన సందర్భంగా వారిని వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఇస్లాం నగర్ ఐదో వార్డ్ ఇస్లాం డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో శాలువ సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ గోరేమియా, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్,, షేక్ అలీ, హైదర్, అబ్దుల్ అజీష్, అంకుష్, మరియు వేములవాడ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన సర్పంచ్ బిల్లా యాదగిరి



వేలేరుఅక్టోబర్ 13(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం మేజర్ గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ వేలేరు గ్రామానికి చెందిన బత్తిని సుజాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి రాగానే వెంటనే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా1,03,000 రూపాయల మంజూరు చేయడం జరిగింది , ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా వారి కుటుంబ సభ్యులకు చెక్కును వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి అందించారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మకు భక్తుల బోనాల నైవేద్యం



వేములవాడ అక్టోబర్ 13 ( నిజంచెపుతాం ) వేములవాడ రాజన్న ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు సమర్పించి సేవలో తరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



# కీరదోస తింటే అనారోగ్యమా?



**కీరదోసతో ఆరోగ్యానికి మేలు**
**కొందరికి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం**
**చేదు కీరదోస తినొద్దు**
**కొందరికి ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం**
**అరుదుగా అలర్జీ రావచ్చు**

ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా చాలా మంది కీరదోసకాయను తమ డైట్‌లో చేర్చుకుంటున్నారు. క్యారట్, బీట్‌రూట్‌తో పాటు దీన్నీ పచ్చిగా తినేందుకు ఆసక్తి చూపిస్తారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారు కచ్చితంగా తింటున్నారు.
ఇందులో ఫైబర్, నీటి శాతం ఎక్కువగా ఉండటంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. తరచూ ఏదో ఒకటి తినాలనే కోరిక తగ్గుతుంది. దీంతో క్యాలరీల వినియోగం తగ్గి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. అయితే కీరదోసకాయ అందరికీ ఒకేలా సరిపోదని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరిలో కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణకోశ సమస్యలు**

కీరలో ఉండే పీచు పదార్థాలు, సహజ రసాయనాలు కొందరిలో కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా జీర్ణకోశం సున్నితంగా ఉండేవారు ఎక్కువ పరిమాణంలో తింటే ఈ ఇబ్బందులు కనిపించే అవకాశం ఉంటుంది.

**చేదుగా ఉంటే జాగ్రత్త**

కొన్నిసార్లు దోసకాయ సాధారణం కంటే మరీ చేదుగా ఉంటుంది. దీనికి 'కుకుర్బిటాసిన్స్' అనే సహజ రసాయనాలే కారణం. స్వల్ప మోతాదులో ఇవి ప్రమాదకరం కాకపోయినా, ఎక్కువగా ఉన్న కీర తింటే వికారం, వాంతులు, కడుపు నొప్పి, విరేచనాలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే చేదుగా అనిపించిన దోసను వెంటనే పారేయడం మంచిది.

**ఫుడ్ పాయిజనింగ్**

ఇతర పచ్చి కూరగాయల్లాగే కీరపై కూడా హానికర బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంటుంది. సరిగా కడగకుండా లేదా పరిశుభ్రంగా నిల్వ చేయకుండా తింటే ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. అలాంటి సమయంలో విరేచనాలు, జ్వరం, వాంతులు, కడుపు మంట, వికారం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

**అలర్జీ కూడా రావచ్చు**

కీరతో అలర్జీ వచ్చే వారు చాలా తక్కువే. అయినా కొందరిలో నోరు, గొంతులో దురద, పెదవులు లేదా నాలుక వాపు, చర్మంపై దద్దుర్లు, గొంతు మంట వంటి లక్షణాలు కనిపించవచ్చు. తీవ్రమైన లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**తరచూ మూత్ర విసర్జన**

దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే అధికంగా తింటే సాధారణం కంటే ఎక్కువసార్లు మూత్ర విసర్జన కావచ్చు. ఆరోగ్యంగా ఉన్నవారికి ఇది పెద్ద సమస్య కాదు. కానీ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనలు పాటించడం మంచిది.

**ఇలా తింటే సేఫ్**

కీరదోసకాయ తినే ముందు బాగా కడగాలి. శుభ్రమైన, చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి. చేదు రుచి ఉన్న కీర తినకూడదు. మితంగా తీసుకోవాలి. జీర్ణకోశ సమస్యలు ఉన్నవారు తొక్క తీసి తింటే మంచిది.

# 99 శాతం గుండెపోట్లకు ఈ నాలుగే కారణాలు..



ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు తీస్తున్న గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎలాంటి హెచ్చరిక లేకుండా అకస్మాత్తుగా రావని, వాటి వెనుక స్పష్టమైన కారణాలుంటాయని ఒక భారీ అంతర్జాతీయ అధ్యయనం తేల్చింది. మొదటిసారి ఇలాంటి సమస్యల బారిన పడిన వారిలో 99 శాతం మందికి, ఆ జబ్బులు రావడానికి కొన్నేళ్ల ముందే నాలుగు ప్రధాన ప్రమాద కారకాల్లో కనీసం ఒకటి ఉన్నట్లు ఈ పరిశోధనలో వెల్లడైంది. అధిక రక్తపోటు (హై బీపీ), అధిక కొలెస్ట్రాల్, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు (డయాబెటిస్), పొగాకు వాడకం అనేవి ఆ నాలుగు ప్రమాద కారకాలని పరిశోధకులు గుర్తించారు.సౌత్ కొరియాలోని యోన్సీ యూనివర్సిటీ, అమెరికాకు చెందిన నార్త్‌వెస్టర్న్ మెడిసిన్ పరిశోధకులు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించారు. దీని కోసం సౌత్ కొరియాలో 93 లక్షల మంది, అమెరికాలో దాదాపు 7,000 మంది వయోజనుల ఆరోగ్య డేటాను సుమారు రెండు దశాబ్దాల పాటు విశ్లేషించారు. గుండె సంబంధిత సమస్యలు వచ్చిన వారిలో 93 శాతం కంటే ఎక్కువ మందికి, ఈ నాలుగింటిలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రమాద కారకాలు ముందుగానే ఉన్నట్లు కనుగొన్నారు. ఈ అధ్యయన ఫలితాలు ప్రముఖ 'జర్నల్ ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ'లో ప్రచురితమయ్యాయి.ఈ పరిశోధన ప్రకారం, అన్ని ప్రమాద కారకాల్లోకెల్లా అధిక రక్తపోటు అత్యంత సాధారణంగా కనిపించింది. సౌత్ కొరియాలో 95 శాతం, అమెరికాలో 93 శాతం కేసుల్లో బాధితులకు ముందు నుంచే హై బీపీ ఉన్నట్లు తేలింది. సాధారణంగా తక్కువ ప్రమాదం ఉంటుందని భావించే 60 ఏళ్లలోపు మహిళల్లో కూడా ఇదే ధోరణి కనిపించడం ఆందోళన కలిగించే విషయం.ఈ నాలుగు ప్రమాద కారకాలను జీవనశైలి మార్పులు, సరైన మందుల వాడకంతో పూర్తిగా నియంత్రించవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రక్తపోటు, కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, పొగాకుకు దూరంగా ఉండటం ద్వారా గుండె జబ్బుల ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. సమస్య తీవ్రం కాకముందే, స్వల్ప స్థాయిలో ఉన్నప్పుడే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ఈ అధ్యయనం నొక్కి చెబుతోంది.

# అబ్కారీలో 'మామూళ్ల' మంటలు!

మొదటి పేజీ తరువాయి

**ఖాళీ స్థానాలపైనా కన్ను?**

శిక్షణకు వెళ్లిన ఎస్సైలు, కానిస్టేబుళ్లు పనిచేసిన స్టేషన్లలో ఏర్పడిన ఖాళీల నుంచి వచ్చే ఆదాయంపై కొందరు అధికారులు దృష్టి సారిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో వసూళ్ల బాధ్యతలు ఎవరు నిర్వహించాలి? ఆర్థిక లావాదేవీలపై ఎవరి నియంత్రణ ఉండాలి? అనే అంశాలు ఉద్యోగుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అన్న విషయాన్ని ఉన్నతాధికారులు విచారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.




**కింది స్థాయి సిబ్బందిలో ఆందోళన**

స్టేషన్ల పరిధిలో వసూళ్లు, విధుల నిర్వహణ, సిబ్బంది బాధ్యతల విషయంలో కొందరు అధికారుల నుంచి ఒత్తిడి ఎదురవుతోందని ఉద్యోగులు వాపోతున్నట్లు సమాచారం. డబ్బులు చెల్లించకపోతే ఇబ్బందులు ఎదురవుతాయనే భయంతో కొందరు సిబ్బంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**సీఐల విధులపైనా ప్రశ్నలు**

కొన్ని స్టేషన్ల పరిధిలో సీఐలు, కింది స్థాయి సిబ్బంది విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపైనా ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బుల వసూళ్లకు ప్రాధాన్యం ఇస్తూ, క్షేత్రస్థాయి బాధ్యతలను ఇతర సిబ్బందిపైకి నెట్టేస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎవరి పాత్ర ఎంత? అన్నది అధికారిక విచారణతోనే తేలాల్సి ఉంది.

**అబ్కారీ భవన్, ఏసీబీ దృష్టి సారించాలి**

ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ శాఖలో వస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి. అవసరమైతే ఏసీబీ అధికారులు కూడా ప్రాథమిక సమాచారం సేకరించి, ఫిర్యాదులు మరియు అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వసూళ్ల ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కూడా తమ వాదన వినిపించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.ప్రజా ఆదాయాన్ని కాపాడాల్సిన శాఖలోనే అక్రమ వసూళ్లకు తావుందా? ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల్లో నిజమెంత? ఉన్నతాధికారుల విచారణతోనే ఈ ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

# అన్నం వండే ముందు బియ్యం కడగడం మంచిదా? కాదా?

**అన్నం వండే ముందు బియ్యం కడగడంపై నిపుణుల విశ్లేషణ**
**బియ్యం కడగడం వల్ల అదనపు పిండిపదార్థం, మైక్రోప్లాస్టిక్స్ తొలగిపోతాయి**
**స్వల్పంగా పోషకాలు నష్టపోయే అవకాశం ఉందని వెల్లడి**
**ఆర్సెనిక్ తగ్గాలంటే కడగడం కన్నా గంజి వార్చడమే ఉత్తమమని సూచన**



అన్నం వండే ముందు బియ్యాన్ని కడగడం దాదాపు అన్ని ఇళ్లలోనూ ఉండే సాధారణ అలవాటు. అయితే ఈ పద్ధతి వల్ల కలిగే లాభనష్టాలపై నిపుణులు కీలక విషయాలను వెల్లడించారు. బియ్యాన్ని కడగడం వల్ల అన్నం పొడిపొడిగా రావడమే కాకుండా, కొన్ని రకాల కాలుష్య కారకాలు కూడా తొలగిపోతాయని వారు చెబుతున్నారు. అదే సమయంలో, స్వల్ప మొత్తంలో పోషకాలు నష్టపోయే అవకాశం ఉందని కూడా వివరిస్తున్నారు.ఆస్ట్రేలియాలోని అడిలైడ్ యూనివర్సిటీకి చెందిన ఆహార శాస్త్రవేత్తల ప్రకారం, బియ్యంపై ఉండే అదనపు పిండి పదార్థం (స్టార్చ్) కడగడం ద్వారా తొలగిపోతుంది. దీనివల్ల అన్నం అతుక్కోకుండా పొడిపొడిగా వస్తుంది. సాగు సమయంలో నీరు, నేల ద్వారా బియ్యానికి చేరే ఆర్సెనిక్ వంటి హానికారకాలు కూడా కొంతవరకు తొలగిపోతాయని ఆహార శాస్త్రవేత్త పర్మల్ డియో తెలిపారు. 2021లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం, బియ్యాన్ని కడగడం వల్ల 20 నుంచి 40 శాతం వరకు మైక్రోప్లాస్టిక్స్ కూడా తగ్గుతాయని తేలింది.అయితే, బియ్యాన్ని కడిగే క్రమంలో కాపర్, ఐరన్, జింక్ వంటి నీటిలో కరిగే కొన్ని పోషకాలను కూడా కోల్పోయే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, సమతుల్య ఆహారం తీసుకునే వారికి ఈ నష్టం చాలా స్వల్పమని, దీనివల్ల ఆరోగ్యానికి పెద్దగా ఇబ్బంది ఉండదని డైటీషియన్ ఇవాంజెలిన్ మాంట్జియోరిస్ స్పష్టం చేశారు. ప్రస్తుత సూపర్ మార్కెట్లలో లభించే బియ్యం ఇప్పటికే శుద్ధి చేసి వస్తుండటంతో, కేవలం రుచి లేదా కాలుష్యాల తొలగింపు కోసమే కడగాల్సి ఉంటుందని మరో శాస్త్రవేత్త బో వాంగ్ వివరించారు.నిపుణుల సలహా ప్రకారం, రుచి కోసం ఒకటి లేదా రెండు సార్లు బియ్యాన్ని సున్నితంగా కడగడం ఉత్తమం. దీనివల్ల పోషక నష్టం పెద్దగా జరగదు. ఆర్సెనిక్ వంటి హానికారకాల పట్ల ఆందోళన ఉన్నవారు, బియ్యాన్ని కడగడంతో పాటు ఎక్కువ నీటిలో ఉడికించి, గంజిని వార్చివేయడం మేలని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పద్ధతి ద్వారా ఆర్సెనిక్ శాతాన్ని 40 నుంచి 60 శాతం వరకు తగ్గించవచ్చని తేలింది.

# చక్కెర పూర్తిగా మానేస్తే ప్రమాదమా?
# కొత్త అధ్యయనం ఏం చెబుతోంది



**పూర్తిగా మానేయడంపై పరిశోధనల్లో సందేహాలు**
**పేగుల ఆరోగ్యంపై ప్రభావం**
**ఇన్సులిన్ నిరోధకత పెరిగినట్లు గుర్తింపు**
**అధిక చక్కెర మాత్రం హానికరమే**
**బ్యాలెన్స్‌డ్ ఉత్తమమంటున్న నిపుణులు**

బరువు తగ్గాలన్నా, షుగర్‌ను అదుపులో పెట్టాలన్నా చాలా మంది ముందుగా చేసే పని చక్కెరను తగ్గించడం. కొందరైతే పూర్తిగా మానేయడానికే ప్రయత్నిస్తారు. చక్కెర ఎంత తక్కువగా తీసుకుంటే అంత మంచిదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. అయితే చక్కెరను పూర్తిగా ఆహారం నుంచి తొలగించడం వల్ల కూడా కొన్ని అనుకోని సమస్యలు రావొచ్చని తాజా అధ్యయనం చెబుతోంది. అమెరికాలో జరిగిన ఎండో 2026 సదస్సులో వెల్లడైన ఈ పరిశోధన ప్రస్తుతం ఆసక్తికర చర్చకు దారితీసింది.

**చక్కెర లేకపోతే ఏమైంది?**

పరిశోధకులు ఎలుకలను రెండు గ్రూపులుగా విభజించి 16 వారాల పాటు అధ్యయనం చేశారు. ఒక గ్రూపునకు చక్కెర ఉన్న తక్కువ కొవ్వు ఆహారం ఇవ్వగా మరో గ్రూపునకు చక్కెర లేని అదే తరహా ఆహారం అందించారు. తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు, ఇన్సులిన్ పనితీరు, పేగుల్లోని సూక్ష్మజీవులు, కాలేయ ఆరోగ్యం వంటి అంశాలను పరిశీలించారు. ఆశ్చర్యకరంగా, చక్కెర పూర్తిగా మానేసిన ఎలుకల్లో బరువు పెద్దగా తగ్గలేదు. పైగా రక్తంలో చక్కెర నియంత్రణ దెబ్బతినడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం, పేగుల ఆరోగ్యం బలహీనపడడం, కాలేయంలో వాపు వంటి సమస్యలు కనిపించాయి. దీంతో చక్కెరను పూర్తిగా తొలగించడం సరైన నిర్ణయం కాకపోవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

**పేగుల ఆరోగ్యంతో సంబంధం ఏంటి?**

మన పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు ఉంటాయి. ఇవే జీర్ణక్రియ నుంచి రోగనిరోధక శక్తి వరకు అనేక పనుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సూక్ష్మజీవుల బ్యాలెన్స్ దెబ్బతింటే ఊబకాయం, మధుమేహం, కాలేయ సమస్యల వంటి అనారోగ్య పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంటుంది. చక్కెరను పూర్తిగా మానేసిన ఎలుకల్లో ఈ సమతుల్యతలో మార్పులు కనిపించినట్లు అధ్యయనం వెల్లడించింది.

**అంటే చక్కెర ఎక్కువగా తినాలా?**

అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల ఊబకాయం, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ అధ్యయనం చెప్పేది ఒక్కటే. చక్కెరను అధికంగా తీసుకోవడం హానికరం. అలాగే పూర్తిగా మానేయడం కూడా కొన్ని సందర్భాల్లో ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. అందుకే బ్యాలెన్స్‌డ్ డైట్ ఉత్తమమని పరిశోధకులు సూచిస్తున్నారు.



# నితిన్‌కి జోడీగా?

లక్కీభాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒకరాజు చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకున్నది హర్యానా అందం మీనాక్షి చౌదరి. ప్రస్తుతం నాగచైతన్యకు జోడీగా 'వృషకర్మ' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్న మీనాక్షికి మరో అద్భుతమైన అవకాశం వరించినట్టు ఫిల్మ్ వర్గాల్లో ఓ టాక్ బలంగా వినిపిస్తున్నది.సామజవరగమన' వంటి బ్లాక్‌బస్టర్ తెరకెక్కించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నితిన్ హీరోగా ఓ రొమాంటిక్ కామెడీ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఈసినిమాలో కథానాయికగా మీనాక్షి చౌదరి ఖరారైనట్టు వినికిడి. అయితే.. దీనిపై అధికారిక స్పష్టత రావాల్సివుంది. జనవరిలో సెట్స్‌పైకి వెళ్లే ఈసినిమాను ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించనున్నట్టు సమాచారం.

# 'జైలర్ 2' హిందీ రిలీజ్‌పై క్లారిటీ.. వదంతులకు మేకర్స్ చెక్



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న 'జైలర్ 2' చిత్ర హిందీ విడుదలపై కొన్ని రోజులుగా వస్తున్న వదంతులకు చిత్రబృందం తెరదించింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 15న ఈ సినిమా హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం చిత్ర నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు.'జైలర్ 2' హిందీలో విడుదల కావడం లేదంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని మేకర్స్ వెల్లడించారు. హిందీ వెర్షన్ విడుదలలో ఎటువంటి మార్పులు లేవని, ఉత్తర భారతంలో ఈ చిత్రాన్ని 'పెన్ మరుధర్ ఎంటర్‌టైన్‌మెంట్' సంస్థ పంపిణీ చేయనుందని పేర్కొన్నారు. ధ్రువీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ఈ సందర్భంగా మీడియా సంస్థలను కోరారు.

# నిరసనలో గాయాలు



ముంబైలో జరిగిన సీజేపీ నిరసనలో పాల్గొని పోలీసుల అదుపులోకి వెళ్లిన బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ మేనకోడలు, నటి జైన్ మేరీ ఖాన్ తనకు అయిన గాయాలను చూపిస్తూ సోషల్ మీడియాలో ఒక వీడియోను పంచుకున్నారు. ఈ పరిణామం ఒకవైపు చర్చనీయాంశం కాగా, మరోవైపు ఇదే నిరసనలో పాల్గొన్న అమీర్ ఖాన్ మేనల్లుడు, నటుడు ఇమ్రాన్ ఖాన్‌పై కేసు నమోదు చేయాలని బీజేపీ నేత కిరీట్ సోమయ్య పోలీసులను ఆశ్రయించడం సంచలనంగా మారింది.శనివారం ముంబైలోని ఆగస్ట్ క్రాంతి మైదాన్‌లో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో పాల్గొన్న జైన్ మేరీ, ఇమ్రాన్ ఖాన్, నటి లేఖా వాషింగ్టన్‌తో పాటు 400 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొన్ని గంటల తర్వాత వారిని విడుదల చేశారు.

# క్యూట్ లవ్ స్టోరీతో.. హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్న ప్రముఖ హీరో కుమార్తె



ప్రముఖ టాలీవుడ్ హీరో శ్రీకాంత్ కుమార్తె మేధ త్వరలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఓ క్యూట్ లవ్ స్టోరీతో ఆమె పరిచయం కానున్నారు. 'మైత్రీ ఇన్ లవ్' అనే సినిమాతో ఇండస్ట్రీని పలకరించనున్నారు. ఈ సినిమాతో జై జాస్తి కూడా హీరోగా పరిచయం కానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాకి పృథ్వీ వనం దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. అంతేకాదు.. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు కూడా త్వరలో బయటకు వచ్చే అవకాశం ఉంది. అయితే మేధ వెండితెరకు కొత్తేం కాదు. అనుష్క ప్రధాన పాత్రలో వచ్చిన 'రుద్రమదేవి' చిత్రంలో చిన్నప్పటి రుద్రమదేవి పాత్రలో ఆమె కనిపించి మెప్పించారు. ఇక శ్రీకాంత్ తనయుడు రోషన్ నటుడిగా అలరిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'ఏమో ఏమో ఇది' అనే రొమాంటిక్ లవ్ స్టోరీలో నటిస్తున్నారు.

# 2027 వరల్డ్ కప్ గెలవాలంటే టీమిండియాకు అదే కీలకం

**2027 ప్రపంచకప్‌పై విశ్లేషణ చేసిన మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్**
**దక్షిణాఫ్రికాలో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయని అంచనా**
**మెరుగైన బౌలింగ్ ఉన్న జట్టే ప్రపంచకప్ గెలుస్తుందని వ్యాఖ్య**
**ఒక్క ఆటగాడితో ప్రపంచకప్ గెలవడం సాధ్యం కాదని స్పష్టీకరణ**
**భారత్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ మెరుగుపరుచుకోవాలని సూచన**






దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాల ఆతిథ్యంలో 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌పై భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. గతంతో పోలిస్తే దక్షిణాఫ్రికాలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, అక్కడ పిచ్‌లు ఇప్పుడు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నాయని విశ్లేషించాడు. ఈ నేపథ్యంలో బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉన్నందున, ఏ జట్టుకైతే పటిష్ఠమైన బౌలింగ్ దళం ఉంటుందో అదే విజేతగా నిలుస్తుందని జోస్యం చెప్పాడు. 'హిందుస్థాన్ స్పోర్ట్స్'తో మాట్లాడుతూ కైఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు."దక్షిణాఫ్రికాలో ఇప్పుడు పరిస్థితులు చాలా మెరుగయ్యాయి. అక్కడ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి బౌలర్లు ఆధిపత్యం ప్రదర్శిస్తారని నేను అనుకోవడం లేదు. బ్యాటర్లే రాణిస్తారు. అందుకే, ఏ జట్టులో అత్యుత్తమ బౌలర్లు ఉంటారో, వారే విజయం సాధిస్తారు" అని కైఫ్ వివరించాడు. 2027 నాటికి విరాట్ కోహ్లీకి 39, రోహిత్ శర్మకు 40 ఏళ్లు రానున్న నేపథ్యంలో వారి భాగస్వామ్యంపై నెలకొన్న అనిశ్చితిపై కైఫ్ స్పందించాడు. "అందరి దృష్టి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపైనే ఉంది. వారిద్దరూ బాగానే ఆడతారని నేను భావిస్తున్నా. కానీ, భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను కచ్చితంగా సరిదిద్దుకోవాలి. ఈ రెండు అంశాలే అత్యంత కీలకం" అని అన్నాడు.విదేశాల్లో ఒక్క ఆటగాడు మాత్రమే ప్రపంచకప్‌ను గెలిపించలేడని, జట్టుగా రాణించడం ముఖ్యమని కైఫ్ నొక్కిచెప్పాడు. "కోహ్లీ ప్రధాన ఆటగాడే అయినా, మిగిలిన వారు కూడా రాణిస్తేనే జట్టుకు సహాయం అందుతుంది" అని పేర్కొన్నాడు.

# రంజీ ట్రోఫీ: హ్యాట్రిక్‌తో దేశ్‌పాండే, సెంచరీతో జడేజా అదుర్స్!



దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో సోమవారం పలు ఆసక్తికర పోరాటాలు జరిగాయి. ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే హ్యాట్రిక్‌తో చెలరేగగా, సౌరాష్ట్ర ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా సెంచరీతో మెరిశాడు. ఇతర మ్యాచ్‌లలో కూడా పలువురు ఆటగాళ్లు శతకాలతో సత్తా చాటారు.

**వాంఖడేలో దేశ్‌పాండే హ్యాట్రిక్ మ్యాజిక్**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా చండీగఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే అద్భుత ప్రదర్శన చేశాడు. తన హ్యాట్రిక్‌తో పాటు మొత్తం 5 వికెట్లు (5/17) పడగొట్టి చండీగఢ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. అతనికి మోహిత్ అవస్థి (3/9) తోడవడంతో చండీగఢ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 78 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 429 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో చండీగఢ్‌పై ఫాలో-ఆన్ విధించిన ముంబై, రెండో ఇన్నింగ్స్‌లోనూ దేశ్‌పాండే దెబ్బకు తొలి బంతికే ఒక వికెట్ కోల్పోయి కష్టాల్లో పడింది.

**శతకంతో మెరిసిన జడేజా**

రాజ్‌కోట్‌లో ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక సెంచరీ నమోదు చేశాడు. సోమవారం 72 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన జడేజా, మొత్తం 209 బంతుల్లో 7 ఫోర్లతో 102 పరుగులు చేసి ఔటయ్యాడు. అదే జట్టుకు చెందిన ప్రేరక్ మన్కడ్ కూడా 129 పరుగులతో రాణించడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 392 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఛత్తీస్‌గఢ్, రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది.

# రంజీ ట్రోఫీకి అన్యాయం..



భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రంజీ ట్రోఫీకి ప్రాధాన్యత ఇవ్వకుండా, అదే సమయంలో ఇండియా 'ఏ' మ్యాచ్‌లను షెడ్యూల్ చేయడాన్ని ఆయన తప్పుబట్టాడు. ఈ విధానం వల్ల దేశవాళీ టోర్నీ ప్రాధాన్యతను బీసీసీఐయే తగ్గిస్తోందని ఆయన విమర్శించాడు.రంజీ ట్రోఫీ సీజన్ కొనసాగుతుండగా ఇండియా 'ఏ' మ్యాచ్‌లు నిర్వహించడం వల్ల చాలా మంది కీలక ఆటగాళ్లు తమ రాష్ట్ర జట్లకు అందుబాటులో ఉండటం లేదని గవాస్కర్ అన్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన మ్యాచ్ కారణంగా రజత్ పటిదార్, దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు తమ జట్ల తొలి రంజీ మ్యాచ్‌లకు దూరమయ్యారని గుర్తుచేశాడు. త్వరలో జరగనున్న న్యూజిలాండ్ 'ఏ' పర్యటనతో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని ఆందోళన వ్యక్తం చేశాడు.

# బ్యాటర్ మనసు చదివేస్తా



వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో అద్భుత ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఆల్-రౌండర్ నమన్ ధీర్, తన బౌలింగ్ వ్యూహాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బ్యాటర్ ఉద్దేశాలను ముందే పసిగట్టడం వల్లే బంతిని ఎలా సంధించాలనే దానిపై నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 14 పరుగుల తేడాతో గెలిచి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది.ఈ మ్యాచ్‌లో 224 పరుగుల లక్ష్య ఛేదనలో ప్రమాదకరంగా మారుతున్న షిమ్రాన్ హెట్మైయర్, కమిల్ పూరన్‌లను ఔట్ చేసి ధీర్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ.. తన బౌలింగ్ ప్రణాళికలను వివరించాడు. "ఒక ఆఫ్-స్పిన్నర్‌గా నా వద్ద ఎక్కువ వేరియేషన్లు ఉండవు. అందుకే లైన్ అండ్ లెంగ్త్, పేస్ మార్పులపైనే ఎక్కువగా ఆధారపడతాను. టీ20 క్రికెట్‌లో వికెట్ తీయడం కంటే గొప్ప విషయం మరొకటి లేదు. దాడి చేయడమే కొన్నిసార్లు ఉత్తమ రక్షణ అవుతుంది.